## మళ్లీ దళారుల రాజ్యమే..



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తుంది. గతంలో ఎక్కడ చూసినా భూ సమస్యలు ఉండేవి. పేరు మార్చాలన్న పట్టా కావాలన్న దళారుల వద్దకు వెళ్లాల్సిందే. వాళ్లు చెప్పినంత ఇచ్చి పని చేయించుకునే పరిస్థితి ఉండేది. సీఎం కేసీఆర్ సారు ధరణి పోర్టల్ తెచ్చాక ఆ పరిస్థితి మారింది. భూమి రిజిస్ట్రేష్టన్లు సులువుగా అవుతున్నాయి. కాంగ్రెస్ నేత మల్లు బట్టి విక్కమార్క కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దు చేసి భూమాత పోర్టల్ తెస్తామంటున్న కాంగ్రెసోళ్ల మాటలతో రైతులు భయాందోళనకు గురి అవుతున్నారు. కాంగ్రెస్ పాలన వస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని గుబులు పడుతున్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్‌తో పాటు ధరణితో వ్యవసాయం పండుగలా సాగలాన్న సీఎం కేసీఆర్ మళ్లీ రావాల్సిందే. రైతుల కోసం ఇంత చేస్తున్న సీఎం కేసీఆర్ వెంటే మేమంతా ఉంటాం.

**- సయ్యద్ ఖలీల్, రైతు, ఆమనగల్లు**

## కాంగ్రెస్ వస్తే కష్టాలే..



సీఎం కేసీఆర్ రైతుల భూములకు భద్రత కల్పించిన ధరణిని ఎత్తేసేందుకు కాం గ్రెసోళ్లు కుట్రలు చేస్తుండ్రు. ధరణి తీసేస్తే రైతులకు మళ్లీ కష్టాలు ప్రారంభమ వుతాయి. కాంగ్రెసోళ్ల నాయకులు ఓట్ల కోసం చేస్తున్న ప్రకటనలు రైతుల ను ఆందోళనకు గురవుతుండ్రు. ఆన్‌లైన్‌లో ఎప్పుడూ చూసినా భూముల వివరాలు కనిపిస్తుం డడంతో తాసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలు తప్పినయి. బ్యాంకుల రుణాలు తీసుకోవడానికి ఆన్‌లైన్‌లో కావల్సిన కాగితాలను ఎంతో సులువుగా పొందడానికి పని పూర్తవుతుంది. ధరణి ఎత్తేస్తే మళ్లీ పటేల్, పట్వారీలు వస్తరు. లంచాలు మొదలై ప్రజల రక్తాలను తాగుతారు. ఇప్పుడున్న ధరణి పోర్టల్ రైతుకు కొండంత బలంగా ఉంది.

**- సత్యనారాయణగౌడ్, రైతు, ముక్కిడిగుండం, కొల్లాపూర్**

## ముడుపులు ముడితేనే పని..



కాంగ్రెస్ ప్రభుత్వంలో దళారులదే పెత్తనం ఉండేది. మళ్లీ కాంగ్రెస్ వస్తే దళారులను పోషించినట్లే. కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్ ఎంతో బాగుంది. ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా భూముల రిజిస్ట్రేషన్లతోపాటు వెంటనే మ్యుటేషన్ అయిపోతుంది. భూముల అమ్మకాలు ఎంతో సులభతరం అయ్యాయి. ధరణితోనే భూములు సరైన భద్రత ఉంటుంది. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రిజిస్ట్రేష న్లు, మ్యుటేషన్లు కావాలంటే మొత్తం దళారుల రాజ్యమే ఉండేది. ముడుపులు ముడితే గానీ పని అయ్యేది కాదు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఏండ్ల తరబడి తిరిగిన పనులు సమస్యలు తీరకపాయే. ఇప్పుడు ధరణితో ఆ సమస్యలు పూర్తిగా తొలగిపోయాయి. సీఎం కేసీఆర్ ముందు చూపుతో ధరణికి శ్రీకారం చుట్టిండు. ధరణిని యథావిధిగా కొనసాగించాలి.

**- కొమ్మగోని నాగయ్యగౌడ్, రైతు, గొల్లోనిపల్లి, వెల్దండ మండలం**

## భూములకు రక్షణ కవచం



సీఎం కేసీఆర్ రైతుల ఇబ్బందులను స్వయంగా చూసిండు గనుకనే ధరణిని తీసుకువచ్చింద్రు. మా భూములకు ధరణి రక్షణ కవచంగా ఉంది. దీంతో రైతులు ధ్యైంగా వ్యవసాయం చేసుకుంటున్నారు. గతంలో మా భూములు ఇష్టరాజ్యంగా దళారులు, అధికారులు కుమ్మకై ఎవరి పేరు మీద అంటే వారి పేర్లపై ఎక్కించటోళ్లు. సీఎం కేసీఆర్ వచ్చినాక మా కష్టాలను స్వయంగా చూసిండు గనుకనే ధరణిని తీసుకువచ్చిండు. ఏ నాడు రైతుల గురించి పట్టించుకొని కాంగ్రెస్ నాయకులు ఇపుడు ఎన్నికలు వచ్చనవి గనుక మాకు మాయ మాటలు చేప్తుండ్రు. పైగా ధరణిని తీసివేసి మీకు భూమాతని తీసుకువస్తామంటున్నారు. మా రైతులను మోసగించి కాంగ్రెసోళ్లు గద్దేనేకాలని చూస్తుండ్రు. వీరిని ఎప్పటికీ మేము నమ్మం. మాకు ధరణి కొనసాగాలంటే సీఎం కేసీఆరే సీఎంగా ఉండాలి.

**- నరసింహ, రైతు, గోప్లాపురం, పెంట్లవెల్లి**

# ధరణిపోతే కథ మొదటికే..



- కర్షకులపై అక్కసు వెల్లగక్కిన టీపీసీసీచీఫ్ రేవంత్
- కాంగ్రెస్ పాలనలో మస్తు తిప్పలు పడ్డాం
- పట్వారీ వ్యవస్థలో పూర్తిగా ఆగమైనం
- పహాణీల రాజ్యం మాకొద్దంటున్న రైతులు
- పాత వ్యవస్థ తీసుకొస్తే భూములు గాయబ్ అంటూ ఆందోళన

# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



## కరెంట్ కష్టాలు చవి చూశాం..



ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పెట్టిన కరెంటు కష్టాలను కళ్లారా చూసినం. కరెంటు లేక సబ్ స్టేషన్ల ముందు రోడ్లపై ధర్నాలు చేసే వారం. లో వోల్టేజీ సమస్యతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ఎన్నో చూసాం. మళ్లీ అలాంటి కష్టాలు రాకుండా సీఎం కేసీఆర్ పదేండ్ల పరిపాలనలో నిరంతర విద్యుత్‌తో రెండు పంటలు సాగు చేసుకుంటున్నాం. మళ్లీ కాంగ్రెస్ వాళ్లు వచ్చి మూడు గంటల ఇస్తాం, 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని ఏది పడితే అది సోయిలేని మాటలు మాట్లాడుతున్నరు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు మళ్లీ మొదలవుతాయి. 24 గంటల కరెంట్ కావాలి. మళ్లీ సీఎం కేసీఆర్ సారే రావాలి.

**- సుధాకర్‌రెడ్డి, రైతు, నక్కలపల్లి పెద్దకొత్తపల్లి, మండలం**

## చెప్పలరిగేలా తిప్పించుకున్నరు..



ఎనకటికి సేన్లు కొంటే పట్వారీలు, వీఆర్‌వోలకు పేపర్ల తోపాటు లంచం ఇస్తేనే రిజిస్ట్రార్ల వద్ద రిజిస్టర్ చేసెటోల్లు. తాసిల్దార్ ఆఫీసు, వీఆర్‌వోల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినం. నేడు సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణితో లంచం అనేమాట లేదు. సేన్లు కొనుక్కుంటే లంచ ం ఇయ్యకుండనే క్షణాల్లో పనైపోతుంది. సీఎం కేసీఆరే మా ధైర్యం. ధరణి గురించి కాంగ్రెసోళ్లకు తెల్వక మాట్లాడుతున్నరు. అప్పట్ల భూములకు భరోసా ఉండకుండె. ధరణితో మా భూములకు భద్రత కలిగింది. తెలంగాణ రాక ముందు పటేల్, పట్వారీ సంతకం పెట్టేవారు కాదు. గిర్దావర్, తాసీల్దార్ సంతకాలు పెడితేనే పనయ్యేది. ఇదంతా జరగనిక్కె రెండు, మూడు నెలలు పట్టేది. డబ్బుల కోసం కాళ్లరిగేలా తిప్పించుకునె టోళ్లు. ఇప్పుడు ఆ బాధలు లేవు. ఇది ఆ పార్టీ వాళ్లకు ఇష్టం లేనట్లుంది. అందుకే ధరణిని తీసేస్త మంటున్నరు. వారి మాటలు నమ్మి ఓటేస్తే రైతుల పరిస్థితి ఆగమైతది. భూ సమస్యలు ఉండొద్దను కుంటే ధరణి ఉండాల్సిందే.

**- ప్రవేలమ్మ, మహిళా రైతు, అయిజ**

## రైతుల గోస పట్టదు



సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తెచ్చి రైతుల భూములను కాపాడుతున్నాడు. ధరణికి ముందు భూములు కాపాడుకోవాల్సి ఉండే. ఇప్పుడు రైతులకు భరోసా వచ్చింది. మనం సెల్‌లో భూముల వివరాలు తెలుసు కోవచ్చు. భూములు అమ్మాల న్నా.. కొనాలన్న ధరణితో నిమిషాల లో పని అయిపోతుంది. మన వేలి ముద్ర లేనిదే భూమి మారదు. బ్యాంకులలో లోన్లు ఇబ్బందులు లేకుండా తీసుకోవచ్చు. ఇంత మంచి పోర్టల్‌ను తీసేస్తామని కాంగ్రెస్ వాళ్లు అనడం తప్పు, వాళ్లకు రైతుల గోస పట్టదు. రైతుకు మంచి జరుగుతుంటే వాళ్ల కండ్ల మండుతున్నాయి. మాకు ధరణి తీసేటోళ్లు వద్దు.. రైతు కష్టాలు తెలిసిన కేసీఆర్ సార్ రావాలి.

**-పాత్లావత్ రామ్లా, రైతు, లక్ష్మీనాయక్‌తండా, తిమ్మాజిపేట మండలం**

## కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతే..



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణితో రైతులకు భూముల భద్రత కలిగింది. ధరణి వచ్చాకే భూ రికార్డులకు భరోసా కలగడంతో గ్రామాల్లో భూ సమస్యలు సమసిపోయాయి. రైతు వేలిముద్ర, సంతకం లేనిదే వేరొకరి పేరు మీదికి భూ మార్పిడి జరగదు. పది నిమిషాల్లోపే రిజిస్ట్రేషన్ పూర్తి అయి కొన్న వారి పేరు మీద రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అవుతుంది. అధికారంలో వస్తే ధరణి తీసివేస్తామని చెబుతున్న కాంగ్రెస్ నాయకులకు రైతులు పడే ఇబ్బందులు తెలియవు. మళ్లీ పాత విధానాన్ని తీసుకొస్తే భూ సమస్యలు పెరిగిపోతాయి. రెవెన్యూ వ్యవస్థలో తిరిగి పైరవీకారుల రాజ్యం వస్తుంది. భూ రికార్డులను తారుమారు చేసి రైతుల మధ్య సమస్యలు సృష్టించి సొమ్ము చేసుకునేందుకు వీలు కలుగుతుంది. రెవెన్యూ వ్యవస్థలో దళారీ వ్యవస్థను తీసుకరావడానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్‌ను నమ్మితే రైతులు ఆరి గోసపడతారు. ధరణిని తీసుకొచ్చి రైతులకు మేలు చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి రావాలి.

**-గురిగళ్ల రామచంద్రయ్య, రైతు, కడ్తాల్ మండలం**

## మళ్లీ పాత రోజులొస్తయ్..



కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మివాళ్లకు ఓట్లేస్తే మళ్లీ పాత రోజులొస్తయి. అలాంటి పరిస్థితి రావొద్దు. అప్పుడు భూమి కొని రిజిస్టర్ కోసం వెళ్లాలంటే పదిమంది పెద్ద మనుషులను తీసుకుని ఐదారు రోజులు గద్వాలకు తిరిగినం. వారికి ఖర్చుతోపాటు టైం వృథా అయ్యేది. అధికారులు, దళారులకు లంచాలు ఇచ్చి మరీ తిరగాల్సి ఉండే. ఇప్పుడేమో కేవలం ముగ్గురు వెళ్తే చాలు ఐదు నిమిషాల్ల పనైపోతుంది. ఇది కదా మార్పు అంటే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడుడే ఒక పండుగ అనుకుంటే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజలకు పెద్ద పండుగ. కాంగ్రెస్ వాళ్లు ధరణి తీసెస్తమంటున్నరు. బిడ్డ ఇలాంటివి తీసేస్తమంటే మాత్రం కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపేస్తాం.

**- గోపాల్‌రెడ్డి, రైతు, వెంకటాపురం, కేటీదొడ్డి మండలం**

## ధరణి తీస్తే మళ్లీ గందరగోళ మే..



ఒక్కరోజులనే భూమి రిజిస్ట్రేషన్ చేస్తున్న ధరణి చాలా బాగుంది. రైతులకు మేలు చేస్తున్న ధరణిని రద్దు చేస్తే మళ్లీ గందరగోళంతోపాటు దళారీ వ్యవస్థే ఏర్పడుతుంది. భూ రికార్డుల్లో మళ్లీ పూర్వ వివరాలు పెట్టి ధరణిని రద్దు చేస్తామని చెబుతున్న కాంగ్రెస్‌కు మేమే తగిన బుద్ధి చెబుతం. ధరణి రద్దు చేస్తే భూమి రిజిస్ట్రేషన్‌లలో చాలా అవకతవకలు జరుగుతాయి. రైతులు అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తది. రిజిస్ట్రేషన్ కావాలంటే రెండు, మూడు నెలలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాలి. తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న ధరణిని కొనసాగించాలని రైతులు కోరుతున్నరు. ధరణి వచ్చినప్పటి నుంచి భూముల రక్షణ విషయంలో నిశ్చింతగా ఉన్నం. ఇది వరకు పహాణీల్లో వీఆర్వోలు ఇష్టమొచ్చినట్లు పేర్లు మార్చెటోళ్లు. దీంతో ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయెటోళ్లం. ధరణి రాకముందు భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మళ్లీ వీఆర్వో, ఆర్ఐల చుట్టూ నెలల కొద్ది తిరిగేది. గిప్పుడు గా బాధల్లేవ్. రిజిస్ట్రేషన్ కాగానే భూమిని పాస్‌పుస్తకాల్లో ఎక్కిస్తున్నరు. వేలిముద్ర వేస్తే తప్ప రికార్డులు మారవు. రైతుల మేలు కోసం ఇంత మంచి ధరణి పోర్టల్‌ను సీఎం కేసీఆర్ తీసుకొస్తే దాన్ని తీసేస్తమని కాంగ్రెసోళ్లు అనడం సరికాదు. పొరపాటున అలా జరిగినా రైతులకు మళ్లీ ఇబ్బందులు తప్పవు. కాబట్టి రైతులందరూ ఆలోచించి ఓటెయ్యాలి.

**- పల్లయ్యగౌడ్, రైతు, కేటీదొడ్డి మండలం**

## రైతులకు ఇబ్బ ందులు తప్పవనే ది వాస్తవం..



కాంగ్రెసోళ్లు మూడుగంటల కరెంటు, 10హెచ్‌పీ మోటరంటున్నరు. ఇది సాధ్యం కాని పని. మూడుగంట ల కరెంట్ రైతుకు ఏమూలకు చాలదు. ఆ కరెంటుతో రైతు ఎంత సేద్యం చేసుకోవాలో వాళ్లకే తెలియాలి. వాళ్లు తెలివుండి మాట్లాడుతున్నారో.. లేక మాట్లాడుతున్నారో తెలుస్తలేదు. కేసీఆర్ సార్ 24 గంటల కరెంట్‌తో రైతులకు ఇబ్బందులు తప్పినయ్. రైతుకు ఎంత పొలం ఉన్నా పగలు నీళ్లు పారించుకుని రాత్రి వరకు ఇంటికొ స్తున్నడు. టీడీపీ, కాంగ్రెసోళ్ల హయాంలో కరెంట్‌కు ఎం త ఇబ్బంది ఉండెనో అందరికీ తెల్సు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ రైతులకు ఇబ్బందులు తప్పవనేది వాస్తవం.

**- ఉప్పరి పార్వతమ్మ, మహిళా రైతు, గట్టు**

## గుంట కూడ తడ్వదు..



జనాలను మోసం చేసేందుకే కాంగ్రెస్ ప్రేమ ఒల్కబోస్తున్నది. రైతులు 3 గంటల కరెంట్ ఏం జేస్కుంటరు. ఆ కరెంటుతో ఒక్క గుంటనన్నా తడుస్తదా. రెండెకరాలు ఉంటే ఎకరం ఎండబెట్టుకునేడే. గప్పుడట్లనే జేశింద్రు. కరెంట్ ఒక్కనాడు గూడా సక్కగ ఉండకుండే. ఒక మనిషి కరెంట్ కోసం పొలం కాడనే కావలి గాస్తుండే. లేదంటే కరెంట్ ఎప్పుడస్తే అప్పుడే బాయికాడికి ఉరుకుతుంటిమి. కరెంట్.. నీళ్లతోని దినాం తిప్పలే ఉంటుండే. కేసీఆర్ వచ్చినంక 24 గంటల కరెంట్ ఇస్తుండు. గిప్పుడు కొంచెం హరాం ఉన్నం. కాంగ్రెస్ గెలిస్తే మళ్లా ఆగమైతం. అప్పుడో.. ఇప్పుడో గంట కరెంటిస్తే వ్యవసాయం చేసుడెందుకు. రైతులు వ్యవసాయం మానేసి వేరే పనులు చూసుకోవాలె. కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి చెప్పినట్లు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే ఇప్పుడున్న పైప్‌లైన్లు ఆగుతయా.. ఎక్కడికక్కడ పల్గిపోతయ్. మా బోర్ కాడ నీళ్లు పారడానికి రెండున్నర ఇంచుల పైపల్‌లైన్ ఏసుకున్నం. ఉన్న మోటర్‌ను పీకేసుకొని చెత్తల పడెయ్యాలి. రూ.లక్షలు పెట్టి కొత్తగా 10 హెచ్‌పీ మోటార్ కొనాలె. పైప్‌లైన్ కూడా పీకెయ్యాలె. 10 హెచ్‌పీ మోటర్లు పెడ్తే ఇప్పుడున్న బోర్ల నుంచి 5 నిమిషాలల్ల నీళ్లన్నీ గుంజేస్తది. ఆ తర్వాత దుమ్మే బయటకి వస్తది. మా నోట్లె దుమ్ము పడ్తది. గివన్నీ మాలాంటి గరీబ్ రైతులతోని గావు. కాంగ్రెస్ మాటలింటే వ్యవసాయం ఒదిలేసి దేశాలు పట్టుకొని పోవాలె. సీఎం కేసీఆర్ వచ్చినంక 24 గంటల కరెంట్ ఇచ్చుడుతోని బీడు భూములన్నీ పచ్చగైనయ్. బోర్లు ఏసుకున్న రైతులు ఏ రందీ లేకుంట వ్యవసాయం చేస్తున్నరు. సంతోషంగా ఉన్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం 3 గంటల కరెంట్ ఇస్తామంటే ఏం జేసుకోవాలె. మళ్లా శివార్లల్ల పండుకోవాల్నా.. కాంగ్రెస్‌తోని గవన్నీ బాధలు మాకెందుకు. గిదే సర్కారు మంచిగున్నది.

**- మనోహర్, రైతు, అయిజ మండలం**

## 3 గంటల కరెంట్‌తో వ్యవసాయం సాగదు



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయానికి 24 గంటల కరెంట్ బదులు కేవలం మూడు గంటలే ఇస్తామని చెప్పటం సరైంది కాదు. 3 గంటల కరెంట్ ఇస్తే వ్యవసాయం బంద్ చేసుకోవాల్సి వస్తుంది. ఆ కరెంట్‌తో ఒక్క మడైనా పారుతుందా. ఏ పంట పండుతంది అన్ని పంటలు ఎండిపోతాయి. గ్రామాల్లో 70శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. గత పాలకుల పాలనలో కరెంట్ కష్టాలతో మా వాళ్లు ఆగమయ్యారు. కొంత మంది వ్యవసాయాన్ని విడిచిపెట్టారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినాక కేసీఆర్ పాలనలో రైతుల బతుకులు మారినావి. 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, సకాలంలో ఎరువులు విత్తనాలు, భూగర్భ జలాలు పెరగడంతో గుంట భూమి మిగలకుండా పంటలు పండిస్తున్నారు. సాగు విస్తీర్ణం పెరిగింది. భూముల ధరలు బాగా పెరిగావి. కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే మళ్లీ పాత కథే అవుతుంది.

**- దుద్దు అల్లాజీ, రైతు , జంగారెడ్డిపల్లి, ఆమనగల్లు**

# 'చేతి'తో చేటు

- 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలని కల్లబొల్లి మాటలు
- కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై కర్షకులు ఆగ్రహం
- ఆర్థికంగా వృద్ధిలోకి వస్తుంటే కడుపుమంట
- ఓటుతో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిక
- వ్యవసాయ కరెంట్‌పై రేవంత్‌రెడ్డి తొండాట

**3 గంటల కరెంట్‌పై రైతుల్లో 'టెన్'షన్**

## మూడు గంటలతో ముప్పతిప్పలే..



మూడుగంటల కరెంట్‌తోటి ముప్పుతిప్పలు పడాల్సిందే. రేవంత్‌కు రెడ్డికి ఎవుసం యాడ తెల్సు. ఎప్పుడు సూడు వాని మీద, వీని మీద పడి అరవడం తప్పా ఎన్నడన్నా సేనుకి వెళ్లినాడా. ఎప్పుడో వాళ్ల నాయన చనిపోయినప్పుడు పొలం కాడికి వెళ్లిండు. ఆ తర్వాత పోయుంటే తెలుస్తుండే. ఇంత పచ్చదనం ఎలా వచ్చింది. ఎంతమంది, ఎంత శ్రమకోర్చి ఒక నాయకుడు సాహసించి ఎంత ఖర్చు పెడితే ఇంత పనైంది. దీంతో ఎంతమంది సుఖంగా నిద్రపోతున్నరో అందరికీ తెల్సు. ఇటువంటి అర్థంలేని నాయకులకు చప్పట్లు కొడితే రైతులకు తిప్పవు తప్పవు. మూడుగంటలు అంటరు, వ్యవసాయం దండగ అంటరు, అంతా రియల్ ఎస్టేట్, కబ్జాలు వుంటే సాలు అనుకుంటరు కాబట్టి సాగు రైతులు ఆదమరిచి కూడా ఇట్లాంటోళ్లకు ఓట్లెయ్యొద్దు. ఒకవేళ ఏస్తిమ ఏం అయితదో మనకే అర్థం కాదు. మూడుగంటల కరెంటుతో ఒకగుంట భూమి కూడా తడ్వదు. అది కూడా మన భూములు, బంజరు, ఇసుక, తేమను తక్కువగా వుంచుకునే స్వభావం కల్గిన భూముల్లో మూడుగంటల కరెంట్‌తో ఎవుసం సాగాలంటే, ఏటికి ఎదురీదినట్లే. సాగు బంజేసుకుని, అన్ని మూసుకుని పట్నం వలసలు పోవాల్సిందే. అక్కడ కూడా తిండీతిప్పలు లేక కడుపు మాడ్సుకోవాల్సిందే. కాబట్టి అందరం బాగుండాలంటే, అన్నదాతలు మంచి పంటలు పండించి దేశానికి అన్నం పెట్టాలంటే, ధాన్యం పండించే రైతుకు రెండుపంటల సాగునీరు కావాల్సిందే. 24 గంటల కరెంట్ ఉండాల్సిందే. ఇది అందరూ గమనించి 24 గంటల కరెంటిచ్చే కేసీఆర్ సార్ కారు గుర్తుకే ఓటేసి మాలాంటి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

**- నాగరాజు, రైతు, ధరూర్ మండలం**

## మళ్లీ కరెంట్ కష్టాలే..



రైతులు బాగుపడుతుంటే కాంగ్రెస్ నాయకులకు నచ్చుతలేదు. ఏండ్ల తరబడి అధికారంలో ఉన్న కాంగ్రెసోళ్లు రైతులను అస్సలు పట్టించుకోలేదు. వారి పాలనలో అందించిన కరెంట్‌తో వ్యవసాయం ఆగమైంది. రాత్రుళ్లు పొలాలకు నీళ్లు పెట్టడానికి పోయి ఎంతో మంది రైతులు విషసర్పాలు బారినపడి చనిపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కరెంట్ కష్టాలు అన్ని తొలగిపోయాయి. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 24గంటల కరెంట్‌తో మంచిగా పంటలు పండించుకుంటున్నాం. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న 3గంటల కరెంట్‌తో రైతులకు మళ్లీ కరెంట్ కష్టాలు వస్తాయి. వారు అందిస్తామన్న కరెంట్‌తో పది గుంటల పొలం కూడా తడవదు. 10 హెచ్‌పీ మోటర్‌తో రైతులపై ఆర్థిక భారం పడుతుంది. ఆ మోటర్లు వాడితే భూగర్భ జలాలు అడుగంటడమే కాకుండా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. రైతుల గొంతు కోసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెబుతాం.

**–భిక్షపతియాదవ్, రైతు, వంపుగూడెం, కడ్తాల్ మండలం**

## 24 గంటల విద్యుత్ అవసరం...



రైతులకు 24 గం టల విద్యుత్ సర ఫరా అయితేనే రైతు లు అను కున్న మేర కు పంటలు పండించుకోగల్గుతాం. మూడు గంటల విద్యుత్ వస్తే పారిన మడే పారి రైతులు వేసిన పంటలు పండే పరిస్థితులు ఉండవు. గతంలో ఇలాంటి పరిస్థితులు ఎదురై రైతులు వేసిన పంటలన్నీ ఎండిపోయి అప్పుల పాలై కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఉరేసుకొని చనిపోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. రేవంత్‌రెడ్డికి రైతుల సమస్యలు తెలువవు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి కాబట్టే రైతులకు 24గంటల విద్యుత్ ఇచ్చి వారిని ఆదుకోవడం జరుగుతుంది.

**- అంతటి బాలయ్య, రైతు, ఎంగంపల్లి, తాడూరు మండలం**

## పాదులు కట్టి మొక్క మొక్కకూ నీళ్లు పోశాం..



మూడుగంటల కరెంట్ అంటే సేను తడిసినట్లే.. సేద్యం అయినట్లే. ఆ రేవంత్‌రెడ్డి వచ్చి మాకి నేర్పియమను ఎట్ల చేయాల్నో. రెండు పంటలకి సాగునీరు, 24 గంటల కరెంట్ ఉంటుంది కాబట్టే మా పొలా లు పచ్చగున్నయి. కొంత మోటర్ లేకుండా కాల్వల ద్వారా నీళ్లు పారబెట్టుకునే సౌకర్యం ఉంది కాబట్టే సాధ్యమైతుంది. ఒకప్పుడు నీళ్లు చాలక సీడ్‌పత్తి పెడితే కాల్వల గుంతలు తీసి నీళ్లు గుంతలుల్ల నింపుకొని కరెంట్ ఉన్నప్పుడు కుండలు, బిందెలతోటి చెట్టుచెట్టుకూ పాదులు కట్టి నీళ్లు పోసేవాళ్లం. అట్ల సేస్తె కూడా నీళ్లు సరిపోయేవి కావు. అప్పుడంటే ఏదో అలా జరిగింది. ఆ పరిస్థితి ఊహించుకోవడమే మంచిది కాదు. ఎందుకంటే అప్పుడు పిల్లల్ని బడులు మాన్పి సాగు పనులు చేసుకునెటోళ్లం. అటువంటి పరిస్థితి ఇప్పుడు వస్తే కూలీలను ఎక్కడి నుంచి తీసుకురావాలి. ఇప్పుడు అన్ని మిషన్లతోన వ్యవసాయం చేస్తున్న. చిన్న పనికి కూడా కూలీల కొరత వుంది. ఒక్క కూలీకి ఒక్కొక్కసారి రూ.వెయ్యి కూలి ఇవ్వాల్సి వస్తుంది. సాగుకు 24 గంటల కరెంట్ ఉంటేనే కరెక్ట్. అందరు కోరుకునేది అదే. ఎకరం భూమి ఉన్నా, 10 ఎకరాల భూమి ఉన్నా నిరంతర కరెంట్ ఉండాల్సిందే. 10హెచ్‌పీ మోటర్లు ఎక్కడా అమ్మడం లేదు. వాటికి కావాల్సిన పైప్‌లైన్ పైపులు కూడా ఎక్కడ దొరకవు. అది అంతా ఉట్టి మాటలు. అది సాధ్యం కాని పనే.. రేవంత్‌రెడ్డి మాటలు సరిపోనివి. రేవంత్ తప్పుని ఒప్పుకోలేక, సరిదిద్దుకోవడానికి తప్పు మీద తప్పు మాట్లాడుతుండు. అయిన ఇట్ల మేకపోతు గంబీరం ప్రదర్శించే నాయకుల చేతికి గాన అధికారం ఇస్తే అన్నదాత బతుకు ఆగమే. సాగుకు 24 గంటల కరెంట్ ఉండాల్సిందే. రెండు పంటలకు నీళ్లు ఉండాల్సిందే. పంటలు ప్రభుత్వం కొనాల్సిందే. కాబట్టి మూడుగంటల ప్రభుత్వం మాకొద్దు. కేసీఆర్ కారు గుర్తుకే ఓటేస్తా. సాగును సంబురంగానే ఉంచుకుంటాం.

**- రాములు, రైతు, ధరూర్ మండలం**